## ఆలయాల్లో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

దుబ్బాక మండలం పోతారంలో మహంకాళి దేవాలయంలో ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక, జూలై 28 : నియోజకవర్గంలో ఆదివారం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పర్యటించారు. ఎమ్మెల్యే తమ స్వగ్రామమైన పోతారంతో పాటు దుబ్బాకలో మహంకాళి బోనాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనుకూల వర్షాలు కురిసి పాడిపంటలతో రైతులు, అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉండాలిన అమ్మవారికి పూజలు చేసినట్లు తెలిపారు. ఆనంతరం చీకోడు మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌ను పరామర్శించారు. పలువురికి సీఎంఆర్ ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు ఎల్లారెడ్డి, రవీందర్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, నారగౌడ్, శ్రీనివాస్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## మంగోలు చంటికి మాతృవియోగం

మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తల్లి అంత్యక్రియాల్లో పాడెమోస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

చేర్యాల, జూలై 28 : చేర్యాల మున్సిపాలిటీ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ మంగోలు చంటికి మాతృవియోగం కలిగింది. కౌన్సిలర్ తల్లి మంగోలు పుష్ప(58) ఆదివారం వేకువజామున అస్వస్థత గురై గుండెపోటు రావడంతో సమీపం లో ఉన్న సర్కారు దవాఖానకు కుటుంబ సభ్యులు తరలించగా, వైద్యులు ప్రథమ చికిత్స అందించి కాపాడేందుకు యత్నించినప్పటికీ ఆమె మృతి చెందింది. మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి చంటిని ఫోన్‌లో పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణి, వైస్ చైర్మన్ రాజేవ్‌రెడ్డి, కౌన్సిలర్లతో పాటు వివిధ పార్టీలు, సంస్థలు, యువజన సంఘాల సభ్యులు సంతాపం వ్యక్తం చేశారు.

### పాడెమోసిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చంటి మాతృమూర్తి మృతి చెందడంతో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హైదరాబాద్ నుంచి హుటాహుటిన చేర్యాల పట్టణానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని ఓదార్చడంతో పాటు ఆమె భౌతికకాయానికి నివాళులు అర్పించి సంతాపం తెలిపారు. అనంతరం ఆమె అంత్యక్రియల్లో పాల్గొని, ఎర్రోళ్ల శ్రీనివాస్‌తో కలిసి పాడెమోసి కుటుంబ సభ్యులకు మనోధైర్యా నిచ్చారు.

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

### చేర్యాలలో..

చేర్యాల పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు నర్ర ఐలయ్య గాయపడి అనారోగ్యానికి గురికాగా, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ నాయకుడు అంకుగారి శ్రీధర్‌రెడ్డి, బీఆర్ఎస్ యూత్ ఇన్‌చార్జి శివగారి అంజయ్య, టౌన్ సెక్రటరీ బూరగోని తిరుపతి గౌడ్ తదితరులు ఉన్నారు.

### కార్యకర్తలను ఉత్సహా పరిచి..

చేర్యాల, జూలై 28 : చేర్యాల పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే పల్లా హైదరాబాద్‌కు వెళ్తూ పనిలో పనిగా.. కొమురవెల్లి మండల కేంద్రంలోని రాజస్థాన్ హోటల్లో కొంత సమయం ఆగారు. ఎమ్మెల్యే వచ్చిన విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు అక్కడకు చేరుకోవడంతో వారితో పాటు చాయి తాగి బాగోగులు అడిగి తెలుసుకొని కార్యకర్తల్లో ఉత్సహం నింపారు. నాయకులు గొల్లపల్లి కిష్టయ్య, ముత్యం నర్సింహులు, తలారి కిషన్, బొడిగం మహిపాల్‌రెడ్డి, కొండ శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ

చేర్యాల, జూలై 28 : మండంలోని ఆకునూరు గ్రామ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు వంగాల శ్రీకాంత్‌రెడ్డి సోదరుడు వంగాల అంబరీష్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎంపీపీ వుల్లంపల్లి కరుణాకర్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలుయాదవ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కోతి దాసు, మాజీ సర్పంచ్‌లు సొంటిరెక్కల భిక్షపతి, చీపురు మల్లేశం తదితరులు ఉన్నారు.

## కొమరవెల్లి మల్లన్న క్షేత్రంలో భక్తుల మొక్కులు

చేర్యాల, జూలై 28 : కొమురవెల్లి మల్లన్నను ఆదివారం సుమారు 5 వేల మంది భక్తులు దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నట్లు ఆలయవర్గాలు తెలిపాయి. శనివారం సాయంత్రం నుంచే కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ఆదివారం స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం, కేశఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టడం వంటి మొక్కులు చెల్లించుకోవడంతో పాటు మరికొందరు భక్తులు స్వామి వారి నిత్య కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. కొండపైన ఉన్న ఎల్లమ్మను దర్శించుకోవడంతో పాటు మట్టి పాత్రలతో భక్తిశ్రద్ధలతో బోనం తయారు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

మల్లన్న ఆలయంలో అర్చకుల పూజలు

మరికొందరు రాతిగీరలు వద్ద ప్రదక్షణలు, కోడెల స్తంభం వద్ద కోడెలు కట్టి పూజ లు నిర్వహించారు.

## వైద్య శిబిరం విజయవంతం

మిరుదొడ్డి, జూలై 28: మిరుదొడ్డి మండలంలోని అందె గ్రామంలో ఆదివారం సామాజిక సమరత, చేతన గ్రామీణ వికాస సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ సందర్భంగా రోగులు వైద్య పరీక్షలు నిర్వహించి మందులతో పాటు కంటి కళ్లద్దాలను అందజేశారు. సామాజిక సమరత రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్, నరేశ్ బాబు, డాక్టర్లు అరవింద్, సాయిథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అందెలో ఉచిత వైద్య శిబిరంలో రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

## అంజయ్యకు 'జీవన సాఫల్య' పురస్కారం

సిద్దిపేట టౌన్, జూలై 28 : సిద్దిపేటకు చెందిన ప్రముఖ కవి, జర్నలిస్టు కొమురవెల్లి అంజయ్యకు తెలుగు సాహితీవనం 2024 సంవత్సరానికి జీవన సాఫల్య పురస్కారం వరించింది. సాహితీవనం సంస్థ ఏ డో వార్షికోత్సవం రవీంద్రభారతిలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా అంజయ్యకు విశిష్ట పురస్కారాన్ని ప్రముఖ రచయితలు, కవులు ఆడెపు లక్ష్మీపతి, ప్రజాశక్తి ఎడిటర్ సత్యజీ, నవీన్, యండమూరి వీరేంద్రనాథ్, ఏనుగు నరసింహారెడ్డి అందజేశారు.

జీవన సాఫల్య పురస్కారం అందుకుంటున్న కొమురవెల్లి అంజయ్య దంపతులు

హుస్నాబాద్‌టౌన్ : హుస్నాబాద్‌లో డప్పుచప్పుల్ల మధ్య బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

బెజ్జంకి: బోనాలతో వెళ్తున్న మహిళలు, గ్రామస్తులు

# ఘనంగా పోచమ్మ, ఎల్లమ్మ బోనాలు

చిన్నకోడూరు : కస్తూరిపల్లిలో ఊరేగింపుగా తీసుకెళ్తున్న బోనాలు

హుస్నాబాద్‌టౌన్, జూలై 28 : హుస్నాబాద్ పట్టణంలోని నల్లరాళ్లవాడకు చెందిన మహిళలు ఆదివారం పోచమ్మ, ఎల్లమ్మ బోనాల కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. స్థానిక నల్లరాళ్లవాడ మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బోనాలు డప్పుచప్పులమధ్య గాంధీరోడ్డు మీదుగా పోచమ్మవాడలోని పోచమ్మ దేవాలయం వరకు సాగింది. అనంతరం రేణుక ఎల్లమ్మ, నల్లపోచమ్మకు బోనం, పట్టువస్త్రాలు, ఒడిబియ్యం సమర్పించారు. మాల సంఘం అధ్యక్షుడు సావుల కనకయ్య, ఉపాధ్యక్షుడు దండి కొమురయ్య, సావుల వెంకట్రాజం, సావుల శ్రీనివాస్, జెల్ల యాదగిరి, మాజీ కౌన్సిలర్ దండి లక్ష్మి, సావుల హరిబాబు, రాజశేఖర్, రంజిత్ పాల్గొన్నారు.

### ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో

బెజ్జంకి, జూలై 28 : మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ, పెదమ్మతల్లికి ఆదివారం బోనాలు సమర్పించారు.

### కస్తూరిపల్లిలో ..

చిన్నకోడూరు, జులై 28 : చిన్నకోడూరు మండలం కస్తూరిపల్లిలో ఆదివారం ఊరంతా పోచమ్మకు బోనాలు తీశారు. శివసత్తుల పూనకాలు, డప్పుచప్పుళ్ల మధ్య అమ్మవారికి బోనాలు సమర్పించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

గజ్వేల్, జూలై 28 : వర్గల్ మండలం దండుపల్లి గ్రామానికి చెందిన సాయిలుకు ఆదివారం ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి సీఎంఆర్ఎఫ్‌ను చెక్కును ఆయన కార్యాలయంలో అందజేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్, హరీశ్‌రావు సహకారంతో సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ సాయమందించామన్నారు. నాయకులు రణం శ్రీను ఉన్నారు.

## కాంగ్రెస్ గ్యారెంటీలకు వారంటీ తీరింది..

చేర్యాలలో ఏసీరెడ్డి నర్సింహారెడ్డి వర్ధంతి నిర్వహిస్తున్న నాయకులు

చేర్యాల, జూలై 28 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు వారంటీ తీరినట్లు ఉందని సీపీఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట్‌మావో అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం జనగామ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, ఉద్యమ నిర్మాత కామ్రేడ్ ఏసీరెడ్డి నరసింహారెడ్డి 33వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొంగరి వెంకట్‌మావో మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఏసీరెడ్డి ముఖ్య భూమికి పోషించినట్లు తెలిపారు. ఆయన ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత ప్రయాణం తప్ప మిగితా గ్యారెంటీలకు మంగళం పాడిందన్నారు. కార్యక్రమంలో నాయకులు బండకింది అరుణ్‌కుమార్, పోలోజు శ్రీహరి, బోయిని మల్లేశం, రాళ్లబండి చందు, మేర్లోజు ప్రవీణ్, దర్శనం రమేశ్, గొర్రె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### కొమురవెల్లిలో..

కొమురవెల్లి, జూలై28: కొమురవెల్లి మండల కేంద్రంలో జనగామ మాజీ ఎమ్మెల్యే ఏసీరెడ్డి నర్సింహారెడ్డి 33వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీరెడ్డి చిత్రపటానికి సీపీఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కమిటీ సభ్యుడు బద్దిపడగ కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ వీందర్, నాయకులు సాయిలు, బాలకిషన్, బాలరాజు, రవీందర్, యాదయ్య పాల్గొన్నారు.

### మద్దూరులో..

మద్దూరు(ధూళిమిట్ట), జూలై 28 : మద్దూరు మండల కేంద్రంలో జనగామ మాజీ ఎమ్మెల్యే ఏసీరెడ్డి నర్సింహారెడ్డి 33వ వర్ధంతి వేడుకలను ఆదివారం సీపీఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీరెడ్డి నర్సింహారెడ్డి చిత్రపటానికి సీపీఎం మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కమిటీ సభ్యుడు ఎండీ షఫీ, పిడిశెట్టి సాయిలు, చిలుక యాదగిరి, బాబు, కనకరాజు, యాదగిరి, మురళి, యాదయ్య, ఎండీ సిరాజ్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

సైకిళ్లను అందజేస్తున్న నిర్వాహకులు

తొగుట, జూలై 28 : తొగుట మండలం ముత్యంపేట గ్రామంలో సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. పాఠశాలకు వెళ్లేందుకు వీలుగా సైకిళ్లను ఆరుగురు విద్యార్థులకు అందించామని సామాజిక సమరసత వేదిక నిర్వాహకులు తెలిపారు.

## మద్దూరు ఠాణాకు ఎస్సైని నియమించాలి

మద్దూరు (ధూళిమిట్ట), జూలై 28 : మద్దూరు పోలీస్‌స్టేషన్‌కు నెల రోజులుగా ఎస్సై లేకపోవడంతో మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కల్గుతున్నది. సరిగ్గా నెల రోజుల కింద మద్దూరు ఎస్సైగా పనిచేసిన షేక్ యూనూస్ ఆహ్మద్ కరీంనగర్ కమిషనరేట్‌కు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో కొత్త ఎస్సైని నియమించలేదు. ప్రస్తుతం పోలీస్ స్టేషన్‌లో ఇద్దరు ఏఎస్సైలు ఉన్నప్పటికీ ఏఎస్సైవిజయ్ కుమార్ మూడు నెలల కింద రోడ్డు ప్రమాదంలో గాయపడగా, దీర్ఘకాలిక సెలవుపై వెళ్లాడు. అందుబాటులో ఉన్న ఏఎస్సై జిల్లా జగదీశ్వర్‌కు ఎస్‌హెచ్‌వోగా అదనపు బాధ్యతలను అప్పజెప్పారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై లేకపోవడంతో గ్రామాల్లో చోరీలు పెరిగిపోతున్నాయి. అక్రమార్కులు ఇదే అదునుగా భావించి తమ అక్రమ వ్యాపారాలను జోరుగా సాగిస్తున్నారు. మద్దూరుకు కొత్త ఎస్సైని నియమించకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కాగా మారుమూల మద్దూరు పోలీస్‌స్టేషన్‌కు రావడానికి ఎస్సైలు ఆసక్తి చూపడం లేదని విశ్వసనీయ వర్గాల సమాచారం. జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి మద్దూరు పోలీస్ స్టేషన్‌కు కొత్త ఎస్సైని నియమించి మండలంలో శాంతిభద్రతలను కాపాడలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై చేర్యాల సీఐ శ్రీనును 'నమస్తే తెలంగాణ' ఫోన్‌లో వివరణ కోరగా మద్దూరులో ఎస్సై లేక తాము కూడా ఇబ్బంది పడుతున్నామని, త్వరలోనే మద్దూకు కొత్త ఎస్సై రావ డం జరుగుతుందన్నారు.

## నాచగిరి క్షేత్రం వద్ద వనమహోత్సవం

నాచగిరిలో మొక్కలు నాటుతున్న ఈవో, ఆలయ అర్చక సిబ్బంది

వర్గల్, జూలై 28 : వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాచగిరి శ్రీలక్ష్మీ నృసింహస్వామి దేవస్థానం పరిధిలోని హీరాబాయమ్మతోటలో మొక్కలు నాటారు. ఆలయ కార్యనిర్వాహకురాలు శ్రీమతి అన్నపూర్ణ ఆధ్వర్యంలో అర్చక, సిబ్బంది పెద్ద ఎత్తున వనమహోత్సవంలో భాగంగా జామ, నేరేడు, బిల్వ, గన్నేరు, పత్రి తదితర మొక్కలు నాటారు.

## 50 పడకల దవాఖానగా అప్‌గ్రేడ్ చేయాలి

ఎంపీకి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

చేర్యాల, జూలై 28 : పట్టణంలోని ప్రభుత్వ దవాఖానకు 30 పడకల నుంచి 50 పడకల దవాఖానగా అప్‌గ్రేడ్ చేయించాలని కోరుతూ మాజీ జడ్పీటీసీ కొమ్ము నర్సింగరావు ఆధ్వర్యంలో ఆదివారం భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి హైదరాబాద్‌లో వినతిపత్రం అందజేశారు. దవాఖానను అప్‌గ్రేడ్ చేయించడంతో పాటు ఖాళీగా ఉన్న వైద్యులు, సిబ్బందిని నియమించాలని కోరారు. ఎంపీని కలిసిన వారిలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కాటం మల్లేశం, నాయకులు కొ క్కొండ రవీందర్, గదరాజు సురేందర్ తదతరులు ఉన్నారు.

## వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర కార్యదర్శిగా అరుణ్

నియామక పత్రాన్ని అందుకుంటున్న అరుణ్

హుస్నాబాద్, జూలై 28 : జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా హుస్నాబాద్ పట్టణానికి చెందిన బల్ల అరుణ్ నియామకమయ్యారు. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో కమిషన్ ఫౌండర్, జాతీయ చైర్మన్ డాక్టర్ ఎంవీఎల్ నాగేశ్వర్‌రావు, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ నలమాస శ్రీకాంత్‌గౌడ్ తనకు నియామక పత్రాన్ని అందజేశారని తెలిపారు. నిత్యావసరాల కల్తీ, హోటళ్లలో నాసిరకం భోజనం, వివిధ వస్తువుల తయారీలో నాణ్యతాలోపం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, అవకతవకలకు పాల్పడుతున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా పనిచేస్తానని అరుణ్ ఈ సందర్భంగా తెలిపారు. తనను రాష్ట్ర కార్యదర్శిగా నియామకం చేసిన ఎన్‌సీఆర్‌సీ ఫౌండర్ నాగేశ్వర్‌రావు, రాష్ట్ర చైర్మన్ శ్రీకాంత్‌గౌడ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# చినుకు పడితే చిత్తడే

### ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు

చౌదర్‌పల్లిలో బురదమార్గంలో స్కూల్‌కు వెళ్తున్న విద్యార్థులు

వర్గల్, జూలై 28 : మండలవ్యాప్తంగా కురుస్తున్న ముసురుకు గ్రామాల్లో వ్యవసాయ పనులు స్తంభించిపోతున్నాయి. పారుశుధ్యం పక్కదారి పట్టింది. ఎక్కడికక్కడ గుంతలు, మోరీలు నిండి మురుగు పారుతుండటంతో వీధులు నదులను తలపిస్తున్నాయి. చౌదర్‌పల్లిలో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో వర్షపునీటికి మురుగు కూడా తోడవ్వంతో ప్రభుత్వపాఠశాల పక్కనే ఉన్న సీసీరోడ్డుపై పారడంతో ఆ వీధిగుండా పనులకు వెళ్లేవారు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు సత్వరమే అండర్‌డ్రైనేజీ నిర్మా ణం (లేదా) పైపులైన్‌వ్యవస్థను సరిచేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### చిన్నకోడూరు ఇల్లంతకుంటలో..

చిన్నకోడూరు, జూలై 28 : ఎడతెరిపి లే కుండా కురుస్తున్న వర్షాలకు చిన్నకోడూరు ఇల్లంతకుంట రోడ్డు గుంతలుగా మారి నీరు నిలవడంతో ఆ రోడ్డుపై ప్రయాణం చేయడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు రైతులు ప్రయాణికులు వాపోయారు. చిన్నకోడూరు మండల పరిధిలోని చౌడా రం, మైలారం, అల్లిపూర్, కిష్టాపూర్, గ్రామాల మీదుగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలానికి వెళ్తుంది. నేపథ్యంలో ఇటీవల వర్షాలకు ఇల్లంతకుంట చిన్నకోడూరు రహదారి చిత్తడిగా మారింది. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

చిత్తడిగా మారిన ఇల్లంతకుంట రోడ్డును చూపుతున్న రైతులు

### మరమ్మతులు చేయాలి

మిరుదొడ్డి, జూలై 28 : చినుకు పడితే చిత్తడిగా మారే మట్టి రోడ్డును బాగు చేసి ప్రమాదాలని నివారించాలని కాసులాబాద్ గ్రామ యువకులు ప్రభుత్వాన్ని కోరారు. కాసులాబాద్ గ్రామం నుంచి హబ్షీపూర్ గ్రామం వరకు వెళ్లే రోడ్డు పూర్తిగా బురదమయంగా మారి ప్రమాదాలు జరుగుతున్నాయని యువకులు ఆవేదన వ్యక్తం చేస్తూ ఆదివారం రోడ్డుపై వరి నాటు వేశారు.

మిరుదొడ్డి: రోడ్డుపై వరి నాటు వేసి నిరసన వ్యక్తం చేస్తున్న యువకులు

## ఆర్థిక సాయం అందజేత

మర్కూక్, జూలై 28 : మర్కూక్ పాములపర్తి గ్రామానికి చెందిన దుబ్బాసి అరుణ (45) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ పాండుగౌడ్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు.

### ధూళిమిట్ట లో..

మద్దూరు(ధూళిమిట్ట), జూలై 28: ధూళిమిట్ట మండలంలోని బైరాన్‌పల్లి గ్రామానికి చెందిన అప్పీసు బాలమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. కుమారుడి స్నేహితులు ఆదివారం మృతురాలి కుటుంబ సభ్యులకు రూ. 11 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.

### బాలుడికి ఆర్థిక సాయం

గజ్వేల్, జూలై 28 : అనారోగ్యంతో బాధపడుతున్న గజ్వేల్ మండలం గిరిపల్లి గ్రామానికి చెందిన ఎన్కమోల్ల ప్రణీత్‌కు గజ్వేల్‌కు చెందిన తలకొక్కుల చంద్రకళల క్షుణ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ట్రస్టు చైర్మన్ లక్ష్మ ణ్, దుర్గాప్రసాద్, సతీశ్ సభ్యులు ఉన్నారు.

## అనారోగ్యంతో రేషన్ డీలర్ మృతి

మద్దూరు(ధూళిమిట్ట), జూలై 28 : అనారోగ్యంతో రేషన్ డీలర్ మృతి చెందిన సంఘటన మద్దూరు మండలంలోని వంగపల్లి ఆదివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో రేషన్ డీలర్‌గా పనిచేస్తున్న చాట్ల జయరావు (60) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. రేషన్ డీలర్ జయరావు మృతిపట్ల రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు ఎండీ ఖరీంతో పాటు రేషన్ డీలర్లు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## నాటిన మొక్కలను సంరక్షించాలి

చేర్యాల మున్సిపాలిటీలో ఓ వార్డులో నాటిన మొక్కలు

చేర్యాల, జూలై 28 : మొక్కల పెంపకాన్ని చేర్యాల మున్సిపల్ పరిధిలో మొక్కుబడిగా సాగిస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో ఇటీవల మున్సిపల్ అధికారులు నాటించిన మొక్కలను చూసి ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. మొక్క నాటేందుకు ఓ విధానం పద్ధతి మరిచి మొక్కలు నాటితే ఎలా మొక్క మొలుస్తుందని పలువురు ప్రశ్నిస్తున్నారు.అధికారులు శ్రద్ధ వహించి మొక్కలు నాటించడంతో పాటు వాటి సంరక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఫిజికల్ డైరెక్టర్ నాంపల్లికి సన్మానం

పీడీ నాంపల్లిని సన్మానిస్తున్న మాదిగ జాగృతి సంఘం నాయకులు

మిరుదొడ్డి, జూలై 28 : మండల కేంద్రమైన మిరుదొడ్డి టౌన్‌కు చెందిన చిన్నగల్ల నాంపల్లి ఇటీవల జూనియర్ లెక్చరర్ (పీడీ) ఫిజికల్ డైరెక్టర్‌గా ఉద్యోగం పొందాడు. ఈ సందర్భంగా ఆదివారం మాదిగ జాగృతి సంఘం నాయకుల ఆధ్వర్యంలో నాంపల్లిని సన్మానించి అభినందించారు. జాగృతి సంఘం జిల్లా నాయకులు రాజన్, మలికార్జున్. లక్ష్మణ్, దీపక్, రవి, దయాకర్, కర్ణాకర్ తదిరులు పాల్గొన్నారు

## లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

సిద్దిపేట టౌన్, జూలై 28 : సిద్దిపేట జిల్లా ఆల్ లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికలు ఆదివారం జరిగాయి. లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా లియాకత్, ప్రధాన కార్యదర్శిగా నర్సింహులు, కోశాధికారిగా గాలయ్య, జాయింట్ సెక్రటరీగా అబ్దుల్ వాజిద్ పటేల్ ఏకగ్రీవంగా ఎన్నియ్యారు. ఉపాధ్యక్ష పదవి కోసం ఇద్దరు బరిలో నిల్వగా సాజిద్ 2 ఓట్లు తేడాతో గెలుపొందారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ లారీలను నమ్ముకొని జీవనం సాగిస్తున్న ఓనర్ల సమస్యల సాధనకు నిరంతరం పోరాడుతామన్నారు.

## ఆలయాల వద్ద పటిష్ట భద్రత

వర్గల్, జూలై 28 : వర్గల్ మండలంలోని పలు ఆలయాల వద్ద గతంలో జరిగిన చోరీల దృష్ట్యా భద్రతను పటిష్టం చేస్తున్నట్లు గౌరారం ఎస్సై శివకుమార్ తెలిపారు. వర్గల్ విద్యాధరి సరస్వతీక్షేత్రం, నాచగిరి శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవాలయంతో పాటు ఆయా గ్రామాల్లోని పలు దేవాలయాలవద్ద రాత్రి సమయాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గస్తీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.